بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ     وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 13.05.2016 (Telugu)

మస్జిద్ యొక్క అంధము వాటి నిర్మాణాలపై ఆధారపడి ఉండదు, స్వచ్ఛమైన మనసుతో నమాజ్ సల్పువారి పై ఆధారపడి యుండును. అధిక సంఖ్యలో నమాజ్ సల్పుటకు వచ్చేవారితోనే మస్జిద్‌ల హక్కు చెల్లించబడును. స్వయంగా ఇచటకు వచ్చి క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుచు మరియు ఇస్లాం ప్రసారం చేయుచు ఈ ప్రాంత ప్రజలకు ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను పరిచయం చేయవలెను.

**హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 13.05.2016 తేదీన మస్జిద్ మహమూద్ -స్వీడన్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

إِنَّمَا يَعْمُرُ مَسٰجِدَ اللّٰهِ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَی الزَّكٰوةَ وَلَمْ يَخْشَ اِلَّا اللّٰهَ فَعَسٰٓى اُولٰٓئِكَ اَنْ يَّكُوْنُوْا مِنَ الْمُهْتَدِيْنَ۔ (التوبہ آیت 18) اَلَّذِيْنَ اِنْ مَّكَّنّٰهُمْ فِي الْاَرْضِ اَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ وَاَمَرُوْا بِالْمَعْرُوْفِ وَنَهَوْا عَنِ الْمُنْكَرِ ؕ وَلِلّٰهِ عَاقِبَةُ الْاُمُوْرِ۔ (الحج آیت 41)

అల్ మంద్ లిల్లాహ్ నేడు జమాఅత్ అహ్మదియ్య స్వీడకు అల్లాహ్ తాలా రెండవ మస్జిద్‌ను నిర్మించుకునే అవకాశంను కల్పించాడు. దీనికి మస్జిద్-ఎ- మహమూద్‌గా నామకరణం చేయడమైనది. ఈ మస్జిద్ నిర్మాణానికి స్త్రీలు, పురుషులు అందరు కలసి మెలసి తోడ్పాటును అందించడం జరిగినది. ఈ జమాఅత్ సంఖ్యా పరంగా చిన్నదైనను ఒక ప్రణాళిక ద్వారా ఈని నిర్మాణాన్ని పూర్తిచేసుకున్నారు. ఈ విధముగా చూసినచో వాస్తవానికి ఈ ప్రణాళిక వారి కొరకు చాలా పెద్ద ప్రణాళికయే. సంపాధించే వారందరు ఉత్సాహంతో ముందుకు వచ్చి తమ సంపాదనలోని అధిక భాగాన్ని సమర్పించడం జరిగినది. అచట స్త్రీలు, పిల్లలు కూడ వెనుకంజ వేయకుండా దేవుని గృహ నిర్మాణంలో తమ వంతు కృషిని అందించుచు ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత నిచ్చే ఉదాహారణను నెలకొల్పిరి. అహ్మదీయుల ఆర్థిక త్యాగాలను చూసి ప్రపంచము విస్తూపోతూ ఉంటుంది. కేవలం మస్జద్ నిర్మాణం ఒక్కటే కాదు. మస్జిద్ నిర్మాణంతో పాటు నమాజ్ సెంటర్, ప్రధర్శన శాల, మిషన్ హౌజ్ నిర్మాణం, కొనుగోలులు ఇలా చూసినచో చాలా ఇతర ఖర్చులు ఇవి కేవలం ఇక్కడి ప్రాంతములోనే కాకుండా ప్రపంచములోని అన్ని ప్రాంతాలలో చేపట్టుచున్నారు. ఇవియేగాకా ఇతర చందాలను కూడ క్రమముగా చెల్లించు చున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అహ్మదీయ్యలో ఆర్థిక త్యాగాలు చేయుటకు పరితపించు వారు అనేక సంఖ్యలో గలరు. జమాఅత్ కొరకు అల్లాహ్ కొరకు ఖర్చు చేయు ఈ స్వభావాన్ని నేటి కాలంలో హజ్రత్ ముహ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడు మనకు నేర్పించడం జరిగినది. ఏ విధముగానైతే అహ్మదీయుల ఆర్థిక త్యాగాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆశ్చర్య చకితులను చేసినవో నేడు కూడ ఈ త్యాగాలు ఆశ్చర్యమునకు గురిచేయుచున్నవి. ఇవన్నియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానం “నీ అవసరములన్నియు పూర్తి చేయుదును”ను నెరవేర్చుటకై చేయించుచున్నాడు. అంతేగాకా మనము మన ప్రణాళికలోని అధిక పనులను శ్రమాదానం ద్వారా చేసుకొంటూ ఉ ంటాము. ఈ విధముగా కూడ మనకు చాలా వరకు ధనం మిగులుతుంది. మొత్తమునకు ఈ మస్జిద్ నిర్మాణంలో ఏవిధముగానైన తనవంతు భాగంను చెల్లించిన వారందరికి అల్లాహ్ తాలా ప్రతి ఫలం అందించును గాకా!. ఇది చాలా సుంధరమైన పెద్ద మస్జిద్. ఈ ప్రాంత వాసులు కూడ ఈ మస్జిద్ సుంధరతనును గూర్చి పొగుడుతూ ఉ ంటారు. చిన్నలు, పెద్దలు ఏవిధముగా తమ వంతు భాగాన్ని త్యాగం చేసినరో అందుకు కొన్ని ఉదాహారణలు మీముందు ప్రస్తావించెదను. 11 సంవత్సారాల ఒక బాలిక కొన్ని వందల రూపాలను చెల్లించి, చాలా కాలం నుండి తన జేబు ఖర్చు కోసం ప్రోగు చేసుకున్న ధనంను ఈ మస్జిద్ నిర్మాణం కొరకు ఇచ్చినట్లు తెల్పినది. 10 లేదా 11 సంవత్సారాల మరో బాలిక ఆ ప్రాంత అధ్యక్షుల వారికి లేదా మస్జిద్ నిర్మాణ బాధ్యులకు 500 రూపాయలను మస్జిద్ నిర్మాణం కొరకు చెందా చెల్లించుతు, తన వద్ద నున్న రెండు రామచిలుకలను అమ్మివేసి ఆ ధనంను

చెల్లించు చున్నట్లు తెల్పినది. ఇక్కడి దేశాలలో కొన్ని జంతువులను, పక్షులను చాలా ఇష్టంగా పెంచుకుంటారు. కాని అహ్మదీ బాలిక ఇక్కడి సాధారణ బాలికల వలే ఆ పశుపక్షాదులకు ప్రాధాన్యత నివ్వకుండా అల్లాహ్ గృహ నిర్మాణంనకే తన కోరికపై ప్రాధాన్యత నిచ్చినది. వాస్తవానికి అసలైన ప్రాధాన్యత, కోరిక కేవలం దేవుని ప్రీతియేనని అహ్మదీము బాలబాలికలు అర్థం చేసుకున్నారు. వీరందరికి హజ్రత్ ముహ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉపదేశము "ఏవరైతే దేవుని గృహ నిర్మాణంలో భాగాస్వాములవుతారో వారు స్వర్గంలో తన గృహమును నిర్మించుకొందురు" ద్వారా అవగాహన ఏర్పడినది. ఒక బాలిక ఇచట ఏతికాఫ్‌ను పాటించుచున్నది. ఇక్కడి వ్యవస్థాపకులను సంప్రదించి వారి ఆభరణాలను ఈ మస్జిద్ నిర్మాణానికి సమర్పించినది. మరొక వక్ఫ్ నౌ బాలిక తన ఆభరణాలన్నింటిని, తన జేబుఖర్చు కోసం ప్రోగు చేసుకున్న ధనమునంతయు కలిపి ఒక కవర్‌లో పెట్టి, తన వద్ద ఇంతకు మించి మరే విధమైన ధనం మస్జిద్ నిర్మాణం కొరకు తన వద్ద లేదని ఒక లేఖ వ్రాసి తన తండ్రి దిండు క్రింద పెట్టినది. అంతేగాకా మరి కొందరు మహిళలు తమ వివాహ వేడుక ఆనంధము పూర్తి కాకుండానే తమ ఆభరణాలన్నింటిని ఎంతో ఇష్టంగా మస్జిద్ నిర్మాణం కొరకు సమర్పించడం జరిగినది. చాలా మంది మహిళల భర్తలు మస్జిద్ నిర్మాణం కొరకు అధిక మొత్తములో చెల్లించుటకు వాగ్దానం చేసినప్పటికి కూడ తమ ఆభరాణాలను, తమ చేతిఖర్చుల కొరకు దాచుకున్న ధనంనంతయు మస్జిద్ నిర్మాణం కొరకు చెల్లించడం జరిగినది. ఇద్దరు మహిళలు వారి వద్ద మస్జిద్ నిర్మాణం కొరకు చెల్లించుటకు ఏమి లేనందున వారు పాకిస్తాన్‌లో గల తమ పూర్వికుల నుండి ఆస్తిగా లభించిన గృహమును అమ్మివేసి మస్జిద్ నిర్మాణం కొరకు చందా చెల్లించినట్లు తెలుపడం జరిగినది. ఇక యువకుడు మస్జిద్ నిర్మాణం కొరకు ఒక పెద్దమొత్తమును చెల్లించుటకు తమ వంతు వాగ్దానం చేసెను. ఆ వాగ్దానంలో తన భార్య చందా కూడ కలదు. కాని దురదృష్టవశాత్తూ ఆ భార్య భర్తలు విడిపోవడం జరిగినది. అయినను ఆ యువకుడు నేను వాగ్దానం చేసినాను కావున చెల్లించెదనని చెప్పి తన వాగ్దానంను పూర్తిగా చెల్లించెను. మాలిమో జమాఅత్‌కు చెందిన ఒక యువకుడు తాత్కాలికంగా ఉద్యోగం చేయుచున్నాడు. అతనిని మస్జిద్ నిర్మాణం కొరకు తన వంతు చందాను హెచ్చించమని కోరగా పదివేల రూపాయాల నుండి ఒక లక్ష రూపాయాల వరకు చెందాను పెంచడం జరిగినది. ఆ యువకుని ఈ త్యాగము వలన అల్లాహ్ తాలా అనుగ్రహంతో ఒక స్థిరమైన ఉద్యోగం లభించినది. పూర్వం కన్న ఉన్నతమైన జీవితంను జీవించే మరియు ఒక నూతన ప్రయాణ సాధనాన్ని కొనుగోలు చేయు భాగ్యము కూడ ఆ యువకునికి లభించినది. ఈ త్యాగాల స్ఫూర్తి మనకు చాలా మంది అహ్మదీయులలో కనిపిస్తూనే ఉంటుంది.

ఈ మస్జిద్ ప్రాంతమును, నిర్మాణంను గూర్చిన విషయాలను కూడ నేను మీ ముందు ప్రస్తావించెదను. ఈ మస్జిద్ నిర్మాణం కొరకు 1999లో శంకుస్థాపన చేయడమైనది. ఇందుకొరకు గౌ॥ ఎహ్సానుల్లాహ్ గారు 5వేల మీటర్ల ప్రాంతపు నేల కొనుగోలు చేసి జమాఅత్‌కు అందించడం జరిగినది. ఒక భాగం ఒక ఎత్తుపై నుండగా, మరో భాగం సమాంతరంగానే ఉండెను. నార్వే మరియు స్వీడన్‌ను, ఆయా దేశాల పెద్ద పెద్ద నగరాలను పూర్తి యూరప్‌తో కలుపు ఒక పెద్ద మార్గం ఈ మస్జిద్ ప్రాంతము ముందు నుండే వెళ్ళుచున్నది, చాలా రద్దీగా ఉండే మార్గము ఇది. ఈ మస్జిద్ యొక్క సుందరత మరియు దీని పొడవైన గోపురాలు దూరం నుండే ఈ మార్గం నుండి వచ్చిపోయే వారికి కనిపించును. పైగా ఏకేశ్వరోపాసనపు సందేశాన్ని కూడ ఇస్తున్నవి. ఈ మస్జిద్ నిర్మాణం పూర్తిగావించ బడినందున ప్రతి అహ్మదీయునికి దీని తరువాత బాధ్యతలను నెరవేర్చు భాగ్యామును, సందేశమును చేరవేయు భాగ్యమును కల్గించునుగాకా! మరియు ఈ మస్జిద్ ఎల్లప్పుడు ఏకేశ్వరోపాసనంను వ్యాపింపజేయు గాకా! మరియు ఇస్లాం భోధనల ఆధారంగా ఏర్పడిన దీని వాస్తవమైన సుంధరత మరయు ఏ లక్ష్యము కొరకు దీనిని నిర్మించడమైనదో ఆ లక్ష్యమును ఎల్లప్పుడు నెరవేర్చుతు వెలుగొందును గాకా!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: నేటి కాలంలో మన జమాఅత్‌కు చాలా మస్జిద్‌లను నిర్మించవలసిన అవసరం ఎంతైన గలదు. ఇవి దేవుని గృహాలు, ఏ ప్రాంతములోనైతే, ఏ గ్రాములోనైతే మన జమాఅత్ మస్జిద్ నిర్మాణం జరుగునో ఆ ప్రాంతము లేదా ఆ గ్రాముము అభివృద్ధి చెందుచున్నదని భావించుకొనుము. ఒకవేళ ఏదేని గ్రామములో లేదా ఏదేని పట్టణములో ముసల్మానులు అల్ప సంఖ్యలో ఉన్నచో, అచట ఇస్లాం అభివృద్ధిని గాంచినచో అచట ఒక మస్జిద్‌ను నిర్మించవలెయును. ఆ తరువాత దేవుడు స్వయంగా ముసల్మానులను తీసుకవచ్చును. అనగా ఇతర ప్రాంతపు ముసల్మానులు కూడ వచ్చెదరు. అప్పుడు అక్కడి ప్రాంతీయుల సంఖ్య కూడ పెరుగును. కాని మస్జిద్ నిర్మాణములో గల నిబంధన ఏమిటనగా కేవలం దేవుని ప్రీతికొరకు మరియు స్వచ్ఛమైన సంకల్పంతో నిర్మాణంను చెపట్టవలెయును. మానవ కోరికలు, మరే విధమైన చెడు ఉద్దేశములు ఆ

సంకల్పంలో ఉండకూడదు. అప్పుడే దేవుడు శుభములను అందించును. ఈ నిబంధనపై ఎల్లప్పుడు ప్రతి ఒక్కరు ఆలోచించ వలెయును. మనస్సులో కేవలం స్వచ్ఛత మాత్రమే ఉండాలి, ఎలాంటి తుచ్ఛ కోరికలు, వైశమ్యాలు, భేదభావాలు ఉండకూడదు. కేవలం దేవుని ప్రీతిని పొందులకు మాత్రమే త్యాగాలు చేయాలి. మస్జిద్ నిర్మించి ఆ మస్జిద్‌ను జనవాసాలుగా తీర్చిదిద్దినచో అల్లాహ్ తాలా శుభములు అధికంగా లభించును. పరస్పరం సోధర భావంను నెలకొల్పవలెయును. అందుకొరకు అల్లాహ్ తాలా సూచించిన మార్గాములను అనుసరించుము. నమాజ్‌లను గూర్చి, మస్జిద్‌లను గూర్చి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాం మనకు చేసిన ఉపదేశములను ఇప్పుడు నేను మీ ముందు ప్రస్తావించెదను.

వారు (అ) ఇలా తెల్పిరి: నమాజ్‌లో సమూహిక ప్రతిఫలమును ఉంచుటలో గల ఆంతర్యం తద్వారా ఐక్యమత్యం ఏర్పడుతుంది. ఆ ఐక్యమత్యమును ఎంతవరకు కొనసాగించవలెననగా పరస్పరం ఒకరి కాళ్ళు మరొకరి కాళ్ళతో సమానంగా యుండవలెయును. ఎప్పుడైతే ఒక వరసలో నిలుచుందురో అప్పుడు పాదాలన్నింటిని ఒకే క్రమంలో ఉంచవలెను. మరియు మడుమలు కూడ సమానంగా ఉంచవలెను. ఒకే వరసలో ఉండవలెను, వరస కూడ సక్రమంగా ఉండవలెను. ఒకరు మరొకరితో దగ్గరగా నిలుచోవలెను. దీని భావం ఏమనగా ఒకే మానవునిలా ఉండవలెను. ఎంత క్రమముగా ఉండవలెననగా చూసూవారికి కూడ వీరు ఒక్కరే అన్నట్లుగా కనిపించాలి. మరియు ఒకరి నుండి మరొకరికి శుభములు కొనసాగుతు పోవాలి. ఒకరిలో చాలా ఆధ్యాత్మికత ఉండవచ్చును, మరొకరిలో తక్కువగా ఉండవచ్చును, ఆధ్యాత్మికత తెజస్సు ఒకరి నుండి మరోకరి లోనికి ప్రవేశించాలి. స్వార్ధం మరియు స్వార్ధ బుద్దిని కల్గించే భేద భావాలు ఉండకూడదు. ఇది వారి(అ) కోరిక. స్వార్ధం, స్వార్ధ బుద్ది రెండు పూర్తిగా అంతరించిపోయి పరస్పరం ఒకటిగా నిలువాలి. మానవునిలో ఇతరుల శక్తులను స్వీకరించు స్వభాంగలదని తప్పకుండ గుర్తుంచుకోగలరు. మరియు ఈ ఐక్యమత్యం కొరకే ప్రతి రోజు ఐఉ పర్యాయముల నమాజ్‌లు తమ తమ గల్లలో గల మస్జిద్‌లలో, ప్రతి వారం తరువాత వచ్చు ప్రతి జుమా నమాజ్‌ను ఆయా పట్టణంలోని పెద్ద మస్జిద్‌లలో చదువవలెనని మరియు అదే విధముగా సంత్సరమునకు ఒక్కసారి ప్రతి పండుగా నమాజ్‌ను ఈద్ గాల వద్ద సలుపవలెనని, అదే విధముగా ప్రపంచములో నున్న ముస్లింలందరు సంవత్సరములో ఒక్కసారి ఖాన ఖాబా వద్ద ఏకం కావాలని సూచించడమైనది. నమాజ్ నుండి హజ్ వరకు ఎన్ని ఆజ్ఞాలు గలవో అవి అన్నియు మరియు ఆరాధనల ముఖ్య ఉద్దేశం కేవలం ముసల్మానులందరు ఐకమత్యంగానే ఉండవలెననే ఉద్దేశంతోనే ఆజ్ఞాపించడం జరిగినది. కాని దుర దృష్టం కొలది ప్రపంచములో అందరికన్న భేదభావాలు, వైశమ్యాలు, అల్లకల్లోల పరిస్థితులు ఎక్కువగా ముసల్మానులలోనే ఉన్నవి. కావున ఈ లక్ష్యయాలను నెరవేర్చవలసిన భాధ్యత, ప్రపంచమునకు స్వచ్ఛమైన ఇస్లాంను మరియు ఇస్లాం యొక్క ప్రయోజనాత్మకమైన భోధనలను తెలియజేయు భాధ్యత మన అహ్మదీయులపైనే అధికంగా గలదు.

కావున మస్జిద్‌ను నిర్మాణం చెపట్టుటకై అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసం ఉండవలెను. మానవుడు అన్ని రకాల అన్యారాదనల నుండి తనను తాను రక్షించుకొన్నప్పుడే అల్లాహ్ తాలా పై మానవునికి సంపూర్ణ విశ్వాసం ఏర్పడుతుంది. అన్నింటిని ప్రసాధించు వాడు కేవలం అల్లాహ్ తాలాయే నని భావించవలెను. మరల ప్రళయ కాలంపై విశ్వాసంను గూర్చి గలదు, దీని వివరణ చాలా గలదు. కాని మానవుడు కేవలం ఈ విషయాలపైనే దృష్టి కేంద్రీకరించినచో మానవుడు ప్రపంచపు చిన్న చిన్న విషయాల కొరకు వెచ్చించుచున్న తన పూర్తి శక్తి సామర్ధ్యాలను, ఆలోచనలను పూర్తిగా వీడి కేవలం పరలోకపు బహుమానాలను పొందుటకు తనవంతుగా పూర్తి శక్తి సామారాధ్యలతో ప్రయత్నించును.

అల్లాహ్ తాలా మరో చోట ఇలా తెలియజేయుచున్నాడు. وَلَدَارُ الْآخِرَةِ خَيْرٌ لِّلَّذِينَ اتَّقَوْا ط (యూసూఫ్, 109) ఏవరైతే దైవభీతిని అలవర్చుకొనిరో వారికి ప్రళయ కాలపు గృహము చాలా ప్రయోజనంను చేకూర్చును. ఒక విశ్వాసి మస్జిద్‌ను నిర్మించి ఒక గృహమును నిర్మించుకొన్నాడు. కాని ఆ గృహ జనవాసం మరియు మస్జిద్ జనవాసం దైవభీతితో అనుసంధానం చేయడమైనది. కావున మస్జిద్ నిర్మాణపు హక్కు కూడ దైవభీతిని అలవర్చుకున్న పిదపయే నెరవేర్చగలము. దైవభీతిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూఎ అలైహిస్సలాం ఒక చోట ఇలా తెల్పిరి:

పరిశుద్దుడుగా మారుటకు కంటికి కనిపించే ఈ పెద్దపెద్ద పాపాల నుండేగాకా అనగా వ్యభిచారం, దొంగతనం, ఇతరుల హక్కులను హరించడం, బాధ్యతలను వదిలి వేయడం, అనవసరంగా ఇతరుల ప్రాణాలు తీయడం, లేదా లోభితనం నుండి దూరం ఉండుట మొ॥నవి, వాటిపై నిశ్చలత్వంను వహిస్తు, చెడు స్వభావాలన్నింటిని పూర్తిగా వీడి వాటికి భిన్నంగా సంస్కారవంతమైన లక్షణాలలో కూడ వృద్ది చెందవలెను. మలినమైన, వ్యర్ధమైన ఆలోచనలను,

అలవాట్లను వీడి ఉన్నతమైన, ఉత్తమమైన సుగుణాలను అలవర్చుకోని వాటిలో వృద్ధి చెందవలెను. ప్రజలతో సుతిమెత్తగా వ్యవహరించుకొనుము. ప్రజలతో సుతిమెత్తగా వ్యవహరించుట, వారిని చిరునవ్వుతో పలకరించుట మొ॥నవి సుగుణాలు. ప్రజలను ప్రేమగా, ఆప్యాయతతో పలకరించుట, వారి మనసును సంతోష పెట్టునట్లు నడుచుకొనుట, వారు ఎవరని చూడకుండానే వారు ముస్లింలు అయినను, ముస్లిమేతరులు అయినను, తమ వారైనను, పరులైనను వారందరిపట్ల సోధరభావంను ప్రధర్శించుట, అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన, సత్యమైన విధేయతను ప్రధర్శించుటయే దైవభీతి. సేవల స్థానంను మహమూద్ అన్వేషించునట్లు, అల్లాహ్ తాలా ప్రీతి పాత్రమైన దృష్టి తమపై పడునట్లు సేవలు చేయవలెయును. ఈ విషయాలను ఆచరించుట వలనే మానవుడు పరిశుద్ధినగా మారును. అందుకే నేను తెల్పినట్లు మన భాధ్యతలు పెరుగుచున్నవి. ఈ మస్జిద్‌ను ఎల్లప్పుడు జనవాసాలుగా తీర్చిదిద్దుటకై మనలో ఒక గొప్ప విప్లవాన్ని సృష్టించుకోవలసిన అవసరం మనకు ఎంతైన గలదు. మరల నమాజ్‌ను నెలకొల్పుటకై మనకు ప్రత్యేక శ్రద్ధను చూపించిరి. నమాజ్‌ను నెలకొల్పడం అనగా ఐదు పర్యాయములు సామూహికంగా సలపడం. కావున ఈ మస్జిద్ సుంధరత కూడ సమాజ్ చేయువారి సంఖ్యపైనే ఆధారపడి యున్నది.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల జకాత్‌ను చెల్లించుట వైపు శ్రద్ధ చూపినాడు. తమ ధనంను ఖర్చు చేయుటవైపు శ్రద్ధ చూపినాడు. జకాత్ ప్రత్యేకించుతు కూడ శ్రద్ధ చూపినాడు. ఖిలాఫత్ వ్యవస్థతో జకాత్ కు కూడ చాలా దగ్గరి సంబంధము గలదు. ఖిలాఫత్ స్థాపనను గూర్చిన సూక్తిలో ఖిలాఫత్ వ్యవస్థను మార్గదర్శం, భవిష్యవాణిని గూర్చి తెల్పిన సూక్తుల తరువాత సూక్తులలో నమాజ్‌ను స్థిరపర్చు, జకాత్‌ను చెల్లించుటవైపు శ్రద్ధ చూపించడం జరిగినది. నేటి కాలంలో ధర్మానికి పటిష్ఠత హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా లభించవలసి యున్నది. లభించును. లభించినది కూడ. ఎందుకనగా వారు (అ) హ॥జ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసునిగా ఈ ప్రపంచమునకు రావడం జరిగినది. మరియు వారిని ఇస్లాం భోధనలకు అనుగుణమైన వాస్తవమైన ఉదాహారణలను నెలకొల్పుటకు అల్లాహ్ తాలాయే అవతరింపజేసెను. ఇస్లాం కోల్పోయిన ఘనతను మరల సాధించును. వారు (అ) చివరి ఖలీఫా, ప్రపంచమునకు ఇస్లాం యొక్క అద్భుతమైన బోధనలను తెలియపర్చుటకు వారు వచ్చిరి. కావున ప్రపంచమునకు ఇస్లాం యొక్క అంధమైన రూపురేఖలను చూపించుటయే వారి అవతరణ యొక్క ముఖ్యోద్దేశము. మరల నేను పఠించిన సూక్తులు అవి హజ్ అధ్యాయమునకు చెందినవి. ఏవరికైతే ప్రపంచములో పటిష్ఠతను చేకూర్చునో వారిలో ఉద్భవించు ప్రత్యేకతలను గూర్చి అల్లాహ్ తాలా ఆయా సూక్తులలో తెల్పడమైనది. వాటిలో నమాజ్‌ను సల్పడం, జకాత్‌ను చెల్లించడం, సత్యవాక్కులను వ్యాపింపజేయడం , చెడులనుండి అడ్డుకోవడం వంటివి గలవు, ఖాలాఫత్ వ్యవస్థకు వారి(అ) ద్వారనే నేటి కాలంలో పునరుద్ధరణ కావలసి యుండెను, జరిగినది. నేడు ప్రపంచములో కేవలం జమాఅతే అహ్మదీయ్యలోనే ఖిలాపత్ వ్యవస్థ కొనసాగుచున్నది. మరియు స్వచ్ఛమైన ఇస్లాం సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయుచున్నది.

అల్లాహ్ తాలా మనందరికి ఈ విషయాలన్నింటిని అవగాహణ చేసుకునే భాగ్యమును కల్గించు గాకా!, అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చు అవకాశంను కల్పించునుగాకా!, పరస్పరం ప్రేమాభిమానాలలో వృద్ధి చెందుతు మస్జిద్ యొక్క హక్కులను కూడ నెరవేర్చు భాగ్యమును ప్రసాధించును గాకా!, ఇస్లాం ప్రచారం చేయు స్థోమతను ప్రాసాదించును గాకా!, కేవలం తాత్కాలిక త్యాగాలే గాకుండా ఆధ్యాత్మిక వృద్ధి కొరకు ఆర్థిక త్యాగాలను ఎల్లప్పుడు చేయుచు, తమలో ఒక నూతన మార్పును ఏర్పాటు చేసుకొను శక్తిని ఇచ్చు గాకా!, ఈ కాలంపు ఇమాం, హ॥జ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసునితో మనము చేసిన వాగ్దానములను పూర్తి చేయు భాగ్యామును ప్రసాధించును గాకా! ( ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,
..............................................................
..............................................................
..............................................................